**రాగం :** **రచన : డా॥ ఆచార్య తిరుమల**

**తాళం :** **సంగీతం : పి.వి. సాయిబాబా**

**గానం :**

# 51. ఆడుతూ ! సరదాగా పాడుతూ !

ప॥ ఆడుతూ సరదాగా పాడుతూ

అందాలు రువ్వుతూ ఇలాగే సాగుదాం

ఏరులా.... జోరుగా.... గలగలా సాగుదాం ॥ఆడుతూ॥

చ॥1 పలికిన పలుకులే - పలుకును చిలుకలే

నవ్విన నవ్వులే - నవ్వును పువ్వులే

జిలిబిలి పలుకులు పలుకుతూ

కిలకిల నవ్వులు నవ్వుతూ

ఛంగు ఛంగున దూకుదాం

నింగి అంచులను తాకుదాం !! ॥ఆడుతూ॥

చ॥2 మిలమిల మెరుపులే - మెరియును కనులలో

తళ తళ తళుకులే - తొణకును పరుగులో

మిలమిల చూపులు విసురుతూ

తళుక్కుమని పరుగిడుతూ

హృదయా లేకం చేద్దాం

ఉదయ రాగమై పోదాం !! ॥ఆడుతూ॥